www.nagaranijam.com

PRGI/RNI NO: APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com
అక్షరనిజం నగరనిజం
తెలుగు దిన పత్రిక


NNTV TELANGANA నగర నిజం

| సంపుటి : 13 | సంచిక :327 | ఉమ్మడి రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 14 శనివారం, ఫిబ్రవరి 2026 | పేజీలు : 4+ | ₹3 |
|---|---|---|---|---|---|---|
| Volume : 13 | Issue : 327 | Rangareddy | Editor : Yela.Purushotham | 14 Saturday, February 2026 | Pages : 4 + | Price : 3/- |

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

# కాంగ్రెస్ ఖాతాలో 94 మున్సిపాలిటీలు, ఐదు కార్పొరేషన్లు

- అభివృద్ధి, సంక్షేమానికి పట్టణ ప్రజలు పెద్దపీట వేశారు
- రెండు కార్పొరేషన్లు హంగు
- బీఆర్ఎస్, బిజెపి కట్టు కథలను ప్రజలు నమ్మలేదు
- అత్యున్నత ప్రమాణాలతో పాలనను అందిస్తాం
- గాంధీభవన్ ప్రెస్ మీట్ లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు




హైద్రాబాద్ ఫిబ్రవరి 13 ()రాష్ట్రంలో ఎన్నికలు జరిగిన 116 మున్సిపాలిటీలు ఏడు కార్పొరేషన్ ఎన్నికల్లో ఇప్పటివరకు అందిన ఫలితాల మేరకు 83 మున్సిపాలిటీలు, ఐదు కార్పొరేషన్ల ను కాంగ్రెస్ పార్టీ అజేయంగా కైవసం చేసుకుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు.గాంధీ భవన్ లో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో కలిసి మాట్లాడారు. ఇంకా కొంత సమాచారం రావాల్సి ఉంది మా స్థానాలు మరిన్ని పెరుగుతాయి అన్నారు. స్వతంత్రులు, ఇతర పార్టీల వారు మాతో కలిసి పనిచేయడానికి ఆసక్తిగా ఉన్నారు చివరకు మొత్తంగా 116 మున్సిపాలిటీలకు గాను 90 నుంచి 94 మున్సిపాలిటీలు కాంగ్రెస్ ఖాతాలో జమ అవుతాయని స్పష్టం చేశారు. ఏడు కార్పొరేషన్లకు ఎన్నికలు జరగగా ఐదు కార్పొరేషన్లలో కాంగ్రెస్ తిరుగులేని మెజారిటీ సాధించింది మరో రెండు చోట్ల హంగ్ ఏర్పడింది అన్నారు. అక్కడ బిజెపి, కాంగ్రెస్, ఇండిపెండెంట్ లు ఉన్నారు, పూర్తి వివరాలు వచ్చిన తర్వాత ఆ సంఖ్య పెరిగే అవకాశం ఉంటుంది అన్నారు. గత రెండు దశాబ్దాల కాలంలో కాంగ్రెస్ పార్టీకి ఇంత పెద్ద ఎత్తున మున్సిపల్ స్థానాలు రావడం సంతోషం కలిగించే విషయం అన్నారు. అభివృద్ధి ,సంక్షేమం విశ్వసనీయతకు రాష్ట్ర ప్రజలు పెద్దపీటవేశారని ఈ ఫలితాలు స్పష్టం చేస్తున్నాయని, రాష్ట్ర ప్రజలు అన్ని విషయాలు గమనిస్తున్నారని ఈ ఫలితాలతో తేటతెల్లమైందని డిప్యూటీ సీఎం తెలిపారు. రాష్ట్రంలోని బిఆర్ఎస్, బిజెపి నేతలు ప్రతిరోజు గాలి కబుర్లు చెబుతూ కట్టు కథలు వినిపిస్తూ రాష్ట్ర ప్రభుత్వం పైన కాంగ్రెస్ పార్టీ పైన చేస్తున్న విమర్శలను గమనించి రాష్ట్ర ప్రజలు స్థానిక సంస్థల ఎన్నికల్లో సరైన తీర్పును ఇచ్చారని అన్నారు. పట్టణ ప్రజలు ఇచ్చిన స్పష్టమైన తీర్పుతో ప్రజా ప్రభుత్వం బాధ్యత మరింత పెరిగింది అత్యున్నత ప్రమాణాలతో పాలన అందిస్తామని స్పష్టం చేశారు. ప్రజల పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న నిబద్ధత ఈ ఫలితాలతో స్పష్టమైందని అన్నారు.పార్లమెంటు ఎన్నికల్లో, ఆ తర్వాత కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ఆ తరువాత పంచాయతీ ఎన్నికల్లో వరుసగా ప్రజా ప్రభుత్వానికి రాష్ట్ర ప్రజలు పట్టం కట్టారని, ప్రతిపక్షాలు ఈ విషయాన్ని గమనంలో పెట్టుకోవాలని డిప్యూటీ సీఎం సూచించారు. ప్రసారమాధ్యమాల్లో కనిపించాలని, ప్రజల్లో ఉనికిని కాపాడుకోవాలని ప్రతిపక్షాలు కట్టు కథలు అల్లడం, తప్పుడు ప్రచారం చేయడం మానుకోవాలనీ డిప్యూటీ సీఎం సూచించారు. ప్రజలకు జవాబుదారీగా వ్యవహరించాలని, రాష్ట్రంలో ప్రతిపక్షాలు ఉండాలని ప్రజాస్వామ్య వాదిగా తాను బలంగా కోరుకుంటానని డిప్యూటీ సీఎం తెలిపారు. సంపూర్ణ విజయం కోసం శ్రమించిన పార్టీ నేతలు, కార్యకర్తలకు ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

# ఆధ్యాత్మిక కేంద్రంగా పంచలింగాల గుట్ట





- ప్రకృతి సోయగాల నడుమ కొలువై ఉన్న పరమశివుడు

**చేవెళ్ల ఫిబ్రవరి 13, (నగరనిజం) :** ఆధ్యాత్మిక కేంద్రంగా పంచలింగాల గుట్ట దినదిన అభివృద్ధి చెందుతుంది రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం అంతారం గ్రామంలో వెలసిన పంచలింగాల గుట్ట ఆలయం భక్తుల విశ్వాసానికి ప్రతీకగా నిలుస్తోంది. ప్రకృతి సోయగాల నడుమ కొండపై కొలువై ఉన్న ఈ క్షేత్రం, శివభక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని పంచుతోంది. పంచలింగాల గుట్టపై ఐదు శివలింగాలు ఒకే ప్రదేశంలో దర్శనమివ్వడం ఈ ఆలయ ప్రత్యేకత. స్థానికుల కథనం ప్రకారం, ఎన్నో సంవత్సరాల క్రితం ఈ ప్రాంతంలో తపస్సు చేసిన మహనీయుల ఆశీస్సులతో ఈ లింగాలు వెలుగులోకి వచ్చాయని చెబుతారు. అప్పటి నుంచి ఈ గుట్ట గ్రామానికి ఆధ్యాత్మిక కేంద్రంగా మారింది. ప్రతి సంవత్సరం మహాశివరాత్రి సందర్భంగా ఆలయంలో వైభవంగా ఉత్సవాలు నిర్వహిస్తారు. రుద్రాభిషేకాలు, లింగార్చనలు, భజనలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తూ భక్తులకు విశేష ఏర్పాట్లు చేస్తారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుంటారు. ఇటీవల ఆలయ అభివృద్ధి కోసం గ్రామ పెద్దలు, యువకులు కలిసి పలు కార్యక్రమాలు చేపట్టారు. గుట్టపైకి వెళ్లేందుకు మెట్లు, విద్యుత్ దీపాల ఏర్పాటు, తాగునీటి సదుపాయం వంటి సౌకర్యాలను కల్పించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. పంచలింగాల గుట్ట కేవలం ఆలయం మాత్రమే కాకుండా గ్రామ ప్రజల ఐక్యతకు నిదర్శనం. పండుగల సమయంలో గ్రామం మొత్తం భక్తి పరవశంతో మోగిపోతుంది. ఆధ్యాత్మిక శాంతి, ప్రకృతి సౌందర్యం, గ్రామీణ భక్తి భావనాలు కలిసిన పుణ్యక్షేత్రంగా అంతారం పంచలింగాల గుట్ట ప్రసిద్ధి చెందుతోంది. భక్తులు కోరేది ఒక్కటే ఈ పవిత్ర క్షేత్రానికి మరింత అభివృద్ధి చేసి, పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని కోరుతున్నారు.

## కమిషనర్‌ను కలసి అభినదించిన జెడియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరణం తిరుపతి నాయుడు



**శ్రీకాకుళంఫిబ్రవరి13(నగరనిజం న్యూస్)** శ్రీకాకుళం నగరపాలక సంస్థ కమిషనర్:గా భాధ్యతలు స్వీకరించిన హనుమంతు కూర్మారావు ను యునైటెడ్ జనతా దళ్ ( జె డి యు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరణం తిరుపతి నాయుడు మరియు జిల్లా అధ్యక్షులు ఎం. వి. మల్లేశ్వరరావు కలసి అభినదించారు. ఈ సందర్బంగా వారు శ్రీకాకుళం కార్పొరేషన్‌లో పారిశుద్యం, నిర్మాణ పనులు వేగవంతం చేసి పట్టణాన్ని రాష్ట్రము లోనే అత్యుత్తమ కార్పొరేషన్ గా తీర్చి దిద్దాలని కోరినట్లు తెలిపారు .అందుకు కమిషనర్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. కమిషనర్ ను కలిసి అభినందనలు తెలిపిన వారిలో జె డి యు సభ్యులు బి. రమేష్, సీనియర్ జర్నలిస్ట్ లు జి. వి. నాగభూషణరావు, సిరిగిరి నవ చైతన్య పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయికి ఎంపిక




**రాయికల్ ఫిబ్రవరి 13 (నగర నిజం)** జగిత్యాల జిల్లా స్థాయి సీఎం కప్ పోటీలో నెట్ బాల్ సెలక్షన్ రాష్ట్రస్థాయి ఎంపిక పోటీలో అత్యంత ప్రతిభ కనబరిచి నెట్ బాల్ సెలక్షన్ రాష్ట్రస్థాయికి ఎంపికైన బాలుర విభాగంలోని రాయికల్ వివేకవర్ధిని పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కైరం సత్యం మరియు పి ఈ టి భీమేష్ మరియు పాఠశాల యాజమాన్యం విద్యార్థులను అభినందించారు.

## జగిత్యాల జిల్లా స్థాయి సీఎం కప్ కబడ్డీ పోటీల్లో రాయికల్ వివేకవర్ధిని విద్యార్థుల ప్రతిభ





**రాయికల్ ఫిబ్రవరి 13 (నగర నిజం)** జగిత్యాల జిల్లా స్థాయి సీఎం కప్ కబడ్డీ పోటీల్లో రాయికల్ వివేకవర్ధిని పాఠశాల బాలుర విభాగం లోని విద్యార్థులు అత్యంత ప్రతిభా కనబరిచి రెండు స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కైరం సత్యం మరియు పి ఈ టి భీమేష్ మరియు పాఠశాల యాజమాన్యం విద్యార్థులను అభినందించారు.

## కొనాయపల్లి గ్రామంలో సంబరాలు చేసుకుంటున్న బీఆర్ఎస్ నాయకులు.



**మెదక్ బ్యూరో: నగర నిజం:** మనోరాబాద్ మండల కేంద్రంలోని కొనాయ పల్లి పిటి గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు సంబరాలు చేసుకున్నారు. కెసిఆర్ నియోజకవర్గంలోని గజ్వేల్ తూప్రాన్. మున్సిపాలిటీలో బియాస్ బీఆర్ఎస్ జెండా ఎగరవేయడంతో గ్రామాలలో బిఆర్ఎస్ నాయకులు సంబరాలు చేసుకున్నారు. కొనాయపల్లి పిటి గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు పటాకులు కాల్చి స్వీట్లు ఒకరికొకరు తినిపించుకున్నారు. రానున్న కాలంలో తెలంగాణ లో మళ్ళీ కేసీఆర్ జెండా ఎగరవేయడం ఖాయమన్నారు.ఈ కార్యక్రమంలో బక్క సురేష్ మోతుకు సత్తిష్,రమేష్ నాగరాజు, బాబు, సతీష్,సంతోష్, ప్రభాస్, ఇతర బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రమాద బాధితులకు వెంటనే 1.5 లక్షల క్యాష్‌లెస్ వైద్యం

**ఢిల్లీ:** రోడ్డు ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులకు గోల్డెన్ అవర్స్‌లో సకాలంలో చికిత్స అందించి వారి ప్రాణాల్ని కాపాడేందుకు కేంద్రం మరో కొత్త పథకాన్ని అందుబాటులోకి తెచ్చింది. పీఎం రాహత్ పేరుతో రోడ్డు ప్రమాద బాధితులకు సకాలంలో రూ. 1.5లక్షల వరకు క్యాష్‌లెస్ ట్రీట్మెంట్ అందిస్తున్నట్లు మోదీ తెలిపారు. శుక్రవారం పీఎంవో నూతన కార్యాలయం సేవాతీర్థ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ సేవాతీర్థ్ నుంచి పలు కీలక నిర్ణయాలు ప్రకటించారు. 'సేవాతీర్థ్ కొత్త చరిత్రకు సాక్ష్యం. 140 కోట్ల భారతీయుల ఆకాంక్షలకు ప్రతిరూపం సేవాతీర్థ్. స్టార్టప్ ఇండియా 2.0 కోసం 10 వేల కోట్లతో కార్పస్ ఫండ్. సకాలంలో వైద్యం అందక ప్రాణం పోకూడదన్న ఉద్దేశ్యంతో 1.5లక్షల వరకు నగదు రహిత వైద్యం. పీఎం రాహత్, లక్‌పక్ దీదీలకు 6 లక్షలు పెంచేందుకు యత్నం. ప్రారంభం వ్యవసాయ మౌలిక సదుపాలయ నిధి రెట్టింపు' చేస్తున్నట్లు ప్రధాని మోదీ తెలిపారు.

### పీఎం రాహత్ ఎలా పని చేస్తోంది

ప్రధానమంత్రి రాహత్ (గ్రావీ =ూనాూ) పథకం కింద రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి తక్షణ వైద్య సహాయం అందించడానికి రూపొందించింది. ఈ పథకం ద్వారా బాధితులు డబ్బు కోసం ఆందోళన చెందకుండా, వెంటనే చికిత్స పొందే అవకాశం కలుగుతుంది. ప్రమాదంలో గాయపడిన వారికి రూ. 1.5 లక్షల వరకు నగదు లేకుండా చికిత్స అందుతుంది. అంటే, ఆసుపత్రి బిల్లులు ముందుగా చెల్లించాల్సిన అవసరం లేకుండా, ప్రభుత్వం నేరుగా ఖర్చును భరిస్తుంది.బాధితుడు ఏ ఆసుపత్రిలో చేరినా, పథకం కింద ఖర్చు నేరుగా ప్రభుత్వమే భరిస్తుంది. ఇది చికిత్స ఆలస్యం కాకుండా, వెంటనే ప్రారంభం కావడానికి సహాయపడుతుంది. ప్రమాదం జరిగిన మొదటి గంటల్లోనే అవసరమైన చికిత్స (సర్జరీ, ICU, మెడికల్ కేర్) అందించడమే ఈ పథకం లక్ష్యం.'గోల్డెన్ అవర్'లో చికిత్స అందితే ప్రాణాలను రక్షించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.కుటుంబ సభ్యులు డబ్బు కోసం పరుగులు తీయకుండా బాధితుడు వెంటనే చికిత్స పొందేలా ఈ పథకం సహాయపడుతుంది. ప్రమాదం తర్వాత ఆర్థిక సమస్యలు ఎదుర్కొనే పరిస్థితి తగ్గుతుంది. ఈ పథకం వల్ల 'డబ్బు లేకపోవడం వల్ల ప్రాణం కోల్పోవడం' అనే పరిస్థితి తగ్గుతుంది. అంటే, ఆర్థిక స్థితి ఎలా ఉన్నా, ప్రతి ఒక్కరికీ సమానంగా వైద్య సహాయం అందుతుంది.

## రాయికల్ మున్సిపల్ ఎన్నిక లో గెలిచిన అభ్యర్థులు



**రాయికల్ ఫిబ్రవరి 13 (నగర నిజం)** జగిత్యాల జిల్లా రాయికల్ మున్సిపల్ ఎన్నికలో గెలుపొందిన అభ్యర్థుల వివరాలు ఇలా ఉన్నాయి 1వ వార్డ్ తోపారపు ప్రశాంతి (బిజెపి) 2వ వార్డ్ కటకం రవీందర్ (బి ఆర్ ఎస్) 3వ వార్డ్ భూక్య రాకేష్ నాయక్ (కాంగ్రెస్) 4 వ వార్డ్ తురగ సౌజన్య (బిఆర్ఎస్) 5వ వార్డ్ కూనారపు మానస (బిజెపి) 6 వ వార్డ్ వేముల మౌనిక (బిజెపి) 7 వ వార్డ్ ఎలిగేటి లతిక (బి ఆర్ఎస్) 8వ వార్డ్ పల్లికొండ గంగాధర్ (కాంగ్రెస్) 9వ వార్డ్ బత్తిని మహేశ్వరి (ఇతరులు) 10 వ వార్డ్ మచ్చ గంగా లక్ష్మి (కాంగ్రెస్) 11వ వార్డ్ పురె శ్రీధర్ (బిజెపి) 12వ వార్డ్ కల్లెడ ధర్మపురి (బిజెపి)

## ఘనంగా సరోజినీ నాయుడు జయంతి వేడుకలు



**రాయికల్ ఫిబ్రవరి 13 (నగరనిజం)** జగిత్యాల జిల్లా రాయికల్ మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో సరోజినీ నాయుడు జన్మదినాన్ని పురస్కరించుకొని ఆంగ్లభాష దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన ఉపన్యాస పోస్టర్ మేకింగ్ క్విజ్ పోటీలను నిర్వహించి విద్యార్థులకు బహుమతులు అందజేశారు ఈ సందర్భంగా మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు మాట్లాడుతూ శ్రీమతి సరోజినీ నాయుడు మనకు స్వాతంత్రం రావడానికి పోరాటం చేసిన గొప్ప మహిళ అని అన్నారు జాతివేరని దేశం వేరని నువ్వు వేరని విడిగా ఉండకు నీకు జరిగితే దేశానికి జరిగినట్టే దేశం అనుభవించే బానిసత్వం నీవు అనుభవించవలసినదే అంటూ దేశమంతా తిరిగి దేశభక్తి నూరిపోసిన గొప్ప మహిళా అని అన్నారు ఈమె మంచి రచనలు కూడా చేసింది ఈమెకు కవిగా సాహిత్య కృషికి గాంధీజీ నైటింగేల్ ఆఫ్ ఇండియా గా గుర్తింపు పొందినది ఆంగ్లంపై మక్కువ ఎక్కువగా ఉండడం వల్ల భారతీయ సంస్కృతిని ప్రపంచవ్యాప్తంగా తన ఆంగ్ల భాష ద్వారా వ్యాపింపజేసింది ఈరోజు ఆమె జన్మదిన పురస్కరించుకుని దేశమంతా ఆంగ్లభాష దినోత్సవాన్ని జరుపుకుంటున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో ఆంగ్ల భాష ఉపాధ్యాయులైన మండలోజు రవీందర్ సామల్ల గంగాధర్ లను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పొన్నం రమేష్ సత్యనారాయణ గంగాజమున అలీ రాజా తిరుమల వనిత పద్మజ నాగరాజు శ్రీకాంత్ యాస్మిన్ ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.

## ధర్మపురిలో కాంగ్రెస్ క్లీన్ స్వీప్



**జగిత్యాల్ ఫిబ్రవరి 13 (నగర నిజం)** జగిత్యాల జిల్లా ధర్మపురి మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించింది. ధర్మపురి మున్సిపల్ లో మొత్తం 15 వార్డులు ఉండగా , అన్నింటిలోను కాంగ్రెస్ అభ్యర్థులే విజయం సాధించారు. ప్రత్యర్థి పార్టీలకు ఒక వార్డు కూడా దక్కలేదు. ధర్మపురి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ హవా స్పష్టంగా కనిపించింది. ఎన్నికల ఫలితాలతో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు చేసుకుంటుండగా, ఈ విజయం జిల్లా రాజకీయాల్లో కీలక మలుపుగా మారింది.

# మనసూరాబాద్ శ్రీ చైతన్య పాఠశాలలో ఉత్కర్ష నినాదంతో వార్షికోత్సవ వేడుకలు






**మనసూరాబాద్, 13, ఫిబ్రవరి (నగర నిజం)** :మనసూరాబాద్ బ్రాంచ్ శ్రీ చైతన్య పాఠశాల ఆధ్వర్యంలో ఉత్కర్ష అనే నినాదంతో వార్షికోత్సవ వేడుకలు మనసూరా బాద్ లోని ఎమ్.ఈ గార్డెన్ లో ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల ప్రతిభను ప్రదర్శించేలా సాంస్కృతిక కార్యక్ర మాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథు లుగా మనసూరాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి, దిల్‌సుఖ్‌నగర్ జోన్ ఏ.జి.ఎం ఎం.వెంకట్ రెడ్డి, దిల్ సుఖ్ నగర్ జోన్ ఆర్.ఐలు ఎన్. రవీందర్ రెడ్డి, పుల్లారావు ,రవి తేజ, కో ఆర్డినేటర్స్,డీన్స్ , తదితరులు హాజరయ్యారు. అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్ర మాలను ప్రారంభించారు. అనంతరం అతిథులు మాట్లాడు తూ విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసిస్తూ జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సూచించా రు. చదువుతో పాటు క్రీడలు, కళలు, సాంస్కృతిక కార్యక్రమాలు వ్యక్తిత్వ వికాసానికి దోహదపడతాయని పేర్కొన్నారు. తల్లిదండ్రుల సహకారం, ఉపాధ్యాయుల మార్గనిర్దేశం విద్యార్థుల భవిష్యత్తును బలపరుస్తుందని తెలిపారు. ప్రిన్సిపాల్ అనుపమ మాట్లాడుతూ పాఠశాల విద్యార్థుల్లో నైతిక విలువలు, నాయకత్వ లక్షణాలు పెంపొందించడమే లక్ష్యంగా పనిచేస్తోందని చెప్పారు. ప్రతి విద్యార్థి ప్రతిభను గుర్తించి ప్రోత్సహించే విధానాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. ఇలాంటి వార్షికోత్సవాలు పిల్లలలో ఆత్మవిశ్వాసాన్ని పెంచి సృజనాత్మకతకు వేదికగా నిలుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో ద్యాగ ఆనంద్,ఇంచార్జెస్, ఉపాధ్యాయ బృందం, సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.






## ప్రశాంతంగా ముగిసిన మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్





- **జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**మెదక్ బ్యూరో : నగర నిజం: తేదీ 13-2-2026 మెదక్ జిల్లా :** మెదక్ జిల్లాలో నాలుగు మున్సిపాలిటీ పరిధిలో మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసిందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. మెదక్ నర్సాపూర్ రామాయంపేట తూప్రాన్ మున్సిపాలిటీల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, శాంతిభద్రతలకు భంగం వాటిల్లకుండా జరిగాయన్నారు. మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియను కలెక్టరేట్లోని కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి ఎన్నికల పరిశీలకులు రవి కిరణ్, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు అదనపు కలెక్టర్ నగేష్ , ఆర్డీవో రమాదేవి, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి డీఎస్పీ ప్రసన్న కుమార్ ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు.


## 13వ వార్డు కౌన్సిలర్ ఇందూరి శ్రీనివాస్‌కు సత్కారం



**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 13 ( నగరనిజం ) :** ఇబ్రహీంపట్నం మునిసిపాలిటీ 13వ వార్డు కౌన్సిలర్ గా 271 ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధించిన నూతన కౌన్సిలర్ ఇందూరి శ్రీనివాస్ ను శుక్రవారం కాంగ్రెస్ నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి నాయకత్వంలో ప్రజా సంక్షేమానికి కృషి చేయాలని కోరారు. ప్రజల నమ్మకాన్ని విశ్వాసాన్ని వమ్ము చేయకుండా చిత్తశుద్ధితో నిస్వార్థంగా పనిచేయాలని సూచించారు. 13వ వార్డు అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. సన్మానించిన వారిలో పీసీసీ సభ్యులు కాకుమాను సునీల్, సీనియర్ నాయకులు గుండ్లపల్లి ధనరాజ్ గౌడ్, తదితరులున్నారు.

# సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాలలో టెక్ వర్ణం 2K26 కల్చరల్ ఫెస్ట్





**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 13 ( నగరనిజం ) :** ఇబ్రహీంపట్నం సమీపంలోని వినోబానగర్ సిద్ధార్థ ఇనిస్ట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో టెక్ వర్ణం 2౨26 కల్చరల్ ఫెస్ట్ ను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా భారత దేశంలోని వివిధ రాష్ట్రాల సాంప్రదాయాలను సాంప్రదాయ నృత్యాలను, వారి జీవన విధానము, ఆహార అలవాట్లు అన్నింటిని ప్రస్ఫుటంగా డిపార్ట్మెంట్ హెచ్ఓడి, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించారు. హ్యూమానిటీ అండ్ సైన్స్ వారు జరిపిన తెలంగాణ బోనాలు మరియు బతకమ్మ పండుగ పోతురాజుల ఆటలు అలాగే ఈసీఈ డిపార్ట్మెంట్ నిర్వహించిన సంక్రాంతి పండుగలో పిల్లలకు భోగి పండ్లు మరియు కోళ్ల పందాలు నిర్వహించగా అందరూ ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు, అలాగే సిఎస్డి జరిపిన రాజస్థాన్ ఒంటె సవారి స్పెషల్ అట్రాక్షన్ గా నిలిచాయి. సిఎస్సి వారు గుజరాత్ సాంప్రదాయాన్ని, సిఎస్ఎం తమిళనాడు మరియు పంజాబ్ సాంప్రదాయాలను, ట్రిపుల్ ఈ తమిళనాడు మరియు మహారాష్ట్ర సాంప్రదాయాలను, సివిల్ కేరళ సాంప్రదాయాలను, మెకానికల్ అస్సాం సాంప్రదాయాలను ప్రదర్శించారు. వాటిని కళాశాల సెక్రటరీ డాక్టర్ ప్రదీప్ కుమార్, డైరెక్టర్ జి భగత్, ప్రిన్సిపల్ డాక్టర్ పి.శేఖర్ బాబు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సుబ్బారావు అన్ని స్టాల్స్ ని తిరిగి వారి యొక్క సాంప్రదాయాలను అడిగి తెలుసుకున్నారు. తర్వాత సాంస్కృతి కార్యక్రమంలో భరతనాట్యం, కూచిపూడి, కథాకళి, బాంద్రా గూమర్ బిహు మరియు వివిధ నృత్యాలతో అద్భుతంగా నిర్వహించారు. కళాశాల అంతా అద్భుతమైన రంగవల్లులు సాంప్రదాయ హంగులతో తీర్చిదిద్దారు.

## అబ్దుల్లాపూర్ మెట్ జోన్ సెంట్రింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ నూతన కార్యాలయం ఘన ప్రారంభోత్సవం



**అబ్దుల్లాపూర్ మెట్, 13, ఫిబ్రవరి (నగర నిజం) :** అబ్దుల్లాపూర్ మెట్ పరిధిలో అబ్దుల్లాపూర్ మెట్ జోన్ సెంట్రింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ నూతన కార్యాలయం అబ్దుల్లాపూర్ మెట్ లో ఘనంగా ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక సర్పంచ్ మందుగల విజయ్ శ్రీశైలం గౌడ్, మాజీ ఎంపీపీ బుర్ర రేఖ మహేందర్ గౌడ్, మాజీ జడ్పిటిసి బింగి దేవదాస్ గౌడ్, ఎస్ ఐ సైదులు, గౌస్ పాషా, ఎల్ బీ నగర్ జోన్ సెంట్రింగ్ సెక్రటరీ పరశురాం రెడ్డి హాజరయ్యారు. సెంట్రింగ్ కార్మికులకు ఒక వేదికగా ఈ అసోసియేషన్ ను ఏర్పాటు చేయడం అభినందనీయమని అతిథులు పేర్కొన్నారు. కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు ఈ సంఘం కీలకంగా పనిచేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అసోసియేషన్ నిర్వాహకులు కమిటీ సభ్యులను వారు అభినందించారు. అనంతరం అసోసియేషన్ అధ్యక్షుడు యు. వెంకటేష్, ఉపాధ్యక్షులు ఎం. శేఖర్ మాట్లాడుతూ సెంట్రింగ్ కార్మికుల హక్కుల పరిరక్షణకు ఈ వేదిక నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమ ంలో జనరల్ సెక్రటరీ సి హెచ్ యాదగిరి, ట్రెజరర్ ఎం. శ్రీను, జాయింట్ సెక్రటరీ పి. శ్రీశైలం, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ ఎం డి షమీమ్, కే శివకుమార్, ప్రచార కమిటీ సభ్యులు ఎం సత్తయ్య, కే కృష్ణ, గాలయ్య, పాషా బాయ్, బాలకృష్ణ, లక్ష్మణ్, గణేష్, దుబ్బాక అశోక్, సత్యనారాయణ, తలకొండ రావు, ఆంజనేయులు, పాల్గాణ రావు, ఓ పాల్గాణ రావు పాల్గొన్నారు. సెంట్రింగ్ కమిటీ సభ్యులు, కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# ప్రశాంతంగా ఎన్నికల కౌంటింగ్..






- **మొయినాబాద్ మున్సిపాలిటీ లో 26 వార్డులకు కాంగ్రెస్ 10. టిఆర్ఎస్ 7. బిజెపి 4. ఇండిపెండెంట్ 5 లు గెలుపొందారు.**
- **చైర్మన్ పదవికి ఏ పార్టీకి పూర్తి మెజార్టీ రాక..**

**మొయినాబాద్,13 ఫిబ్రవరి (నగర నిజం):** మున్సిపాలిటీ లోని 26 వార్డులలో ఏ పార్టీకి ఓట్లు జాతి రాలేకపోయింది చైర్మన్ పదవికి ఇతరులపై ఆధారపడి వచ్చింది ఈనెల 11న జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో 26 వార్డులకు ఎన్నికలు జరగగా 13వ తేదీ ఎన్నికల కౌంటింగ్ ను అధికారులు మున్సిపల్ పరిధిలోని మాక్ కళాశాలలో మునిసిప ల్ ఎన్నికల కౌంటింగ్ శుక్రవారం మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్ ఆధ్వర్యంలో ప్రశాంతంగా జరిగాయి. ఎన్నికల్లో 26 వార్డులకు కాను కాంగ్రెస్కు 10. టిఆర్ఎస్ 7. బిజెపి 4. ఇండిపెండెంట్ 5. అభ్యర్థులు గెలుపొందారు దీంతో చైర్మన్ పదవికి పూర్తి మెజార్టీ ఏ పార్టీకి రాలేకపోవడంతో పార్టీల నాయకులు సందిగ్ధంలో పడ్డారు.

**వార్డులు గ్రామాల వారీగా గెలుపొందిన అభ్యర్థులు వీరే..**

1. చిలుకూరు శ్రీలత రామచంద్ర టిఆర్ఎస్...2 హిమాయత్ నగర్ బేగం బి కాంగ్రెస్..3. హిమాయత్ నగర్ కవిత ఎల్ ఎస్ ఇండిపెండెంట్. 4. హిమాయత్ నగర్ కిషన్ బిజెపి..5. అజిత్ నగర్ ఎస్ అమరేందర్ రెడ్డి కాంగ్రెస్. 6. అజిత్ నగర్ మాణిక్యం టిఆర్ఎస్. 7. అజిత్ నగర్ యాద గిరి కాంగ్రెస్. 8. అజిత్ నగర్ శంకరయ్య టిఆర్ఎస్. 9. ఎనికె పల్లి ప్రభాకర్ యాదవ్ బిజెపి. 10. హిమాయత్ నగర్ విజయలక్ష్మి అశోక్ యాదవ్ కాంగ్రెస్.. 11. ఎనికె పల్లి మహేష్ ఇంటిపెండెంట్. 12. ముర్తుజగూడ విక్రం రెడ్డి కాంగ్రెస్. 13. గడ్డం లక్ష్మి వెంకట్ రెడ్డి ఇండిపెండెంట్.14. సురంగల్ కర్రల శ్రీధర్ టిఆర్ఎస్. 15. మొయినాబాద్ అప్పల సంధ్యా సురేష్ యాదవ్ టిఆర్ఎస్.. 16. పెద్ద మంగళారం గీతా వనజాక్షి కాంగ్రెస్. 17. పెద్ద మంగళారం పాటి పావని టిఆర్ఎస్.. 18. పెద్ద మంగళారం చేగురి అరుణ రామకృష్ణ గౌడ్ కాంగ్రెస్.. 19. చిలుకూరు అప్పోజి గూడ కళ్లెమల జగపతి బిజెపి.. 20. చిలుకూరు గుర్తి శిరీష టిఆర్ఎస్..21. చిల్కూర్ జి అనసూయ ఇండిపెండెంట్.. 22. చిలుకూరు గరువు రాజు ఇండిపెండెంట్..23. చిలు కూరు ప్రియాంక రమేష్ నాయక్ కాంగ్రెస్...24 మొయి నాబాద్ వాజిత్ కాంగ్రెస్...25 మొయినాబాద్ షాబాద్ సోనియా దర్శన్ కాంగ్రెస్... 26. పెద్ద మంగళారం మమత బిజెపి. మొయినాబాద్ మున్సిపాలిటీలో మొత్తం 26 వార్డు సభ్యులలో ఈ అభ్యర్థులు ఆయా పార్టీల నుంచి ఇండిపెం డెంట్ అభ్యర్థులుగా గెలుపొందారు ఎలాంటి అవాంఛనీయ సంఘటన లేకుండా ప్రశాంతంగా మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ పూర్తి చేశారు పోలీసులు అధికారులు ముంద స్తుగానే అన్ని ఏర్పాట్లను చేసుకొని ప్రశాంతంగా నిర్వహించారు.

## ఎల్లంపేట మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఆధిక్యం




**మేడ్చల్ ఫిబ్రవరి 13 (నగరం నిజం)**ఎల్లంపేట మున్సిపల్ పరిధిలో జరిగిన మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ పూర్తి కాగా, మొత్తం 24 వార్డుల ఫలితాలు శుక్రవారం వెలువడ్డాయి.ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అత్యధిక స్థానాలు సాధించి మున్సిపాలిటీలో ఆధిక్యం ప్రదర్శించింది.మొత్తం 24 వార్డులకు గాను బీఆర్ఎస్ పార్టీ 12 వార్డులు, కాంగ్రెస్ పార్టీ 8 వార్డులు, బీజేపీ పార్టీ 4 వార్డులు గెలు చుకున్నాయి. ఫలితాలు వెల్లడైన వెంటనే గెలు పొందిన అభ్యర్థులు, పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. మున్సిపాలిటీలో మెజారిటీ స్థానాలు సాధించిన బీఆర్ఎస్ పార్టీ మున్సిపల్ పాలకవర్గం ఏర్పాటు దిశగా అడుగులు వేస్తోంది. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసినట్లు అధికారులు తెలిపారు.

**గెలుపొందిన అభ్యర్థుల వివరాలు ఇలా**

**బిఆర్ఎస్ అభ్యర్థులు**

7వ, వార్డు అభ్యర్థి. బందెల కుమార్
10వ, వార్డు అభ్యర్థి. నీరుగంటి శ్రీలత
9వ, వార్డు అభ్యర్థి. మాలోత్ రజిత
12వ, వార్డు అభ్యర్థి. దుడ్డు కల్పన
16వ, వార్డు అభ్యర్థి. సద్ది సురేష్ రెడ్డి
8వ, వార్డు అభ్యర్థి. లౌద్య శ్రీదేవి
11వ, వార్డు అభ్యర్థి. అఖిల గోశిక
17వ, వార్డు అభ్యర్థి. దాది నరసింహ
22వ, వార్డు అభ్యర్థి. సద్ది నిషిత
18వ, వార్డు అభ్యర్థి. ఓం ప్రకాష్ గౌడ్
20వ, వార్డు అభ్యర్థి. కత్తి వరలక్ష్మి
21వ, వార్డు అభ్యర్థి. చిన్నోళ్ల భాస్కర్

**కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు**

1వ, వార్డు అభ్యర్థి. మామిండ్ల బాలమణి
4వ, వార్డు అభ్యర్థి. మాలో శాంతి
15వ, వార్డు అభ్యర్థి. నాతి వేణుగోపాల్ గౌడ్
5వ, వార్డు అభ్యర్థి నునవత్ పార్వతి
13వ, వార్డు అభ్యర్థి. సారా ముత్యాలు గౌడ్
3వ, వార్డు అభ్యర్థి. గూడూరి విజయలక్ష్మి
14వ, వార్డు అభ్యర్థి. ఎర్రవెల్లి విగ్నేశ్వర్ రెడ్డి
23వ, వార్డు అభ్యర్థి. షా మహమ్మద్ ఆరిఫ్

**బిజెపి పార్టీ అభ్యర్థులు**

2వ, వార్డు అభ్యర్థి. భూక్య శారద
19వ, వార్డు అభ్యర్థి. మేకల రజిత
6వ, వార్డు అభ్యర్థి. గుమ్మడిదల మహేశ్వరి
24వ, వార్డు అభ్యర్థి. వచపల్లి అర్చన,తో సహా మొత్తం కలుపుకొని 24 వార్డుల అభ్యర్థుల వివరాలు ఇలా ఉన్నాయి.

## తిలక్ న్యాయవాదిపై పోలీసుల ధమనకాండను నిరసిస్తూ రెండవరోజు న్యాయవాదులు విధులు బహిష్కరణ



**గోదావరిఖని ఫిబ్రవరి13(నగర నిజం న్యూస్)** అసోసియేషన్మార్కాపురం తిలక్ న్యాయవాది గారి పై పోలీసుల ధమనకాండ మరియు దాడిని నిరసిస్తూ రెండవరోజు కూడా గోదావరిఖని బార్ అసోసియేషన్ న్యాయవాదులు విధులు బహిష్కరించారు.నిన్నటి రోజు బార్ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశం తీర్మానం ప్రకారం న్యాయవాది మార్కా పురం తిలక్ గారి పై దాడి చేసిన వన్ టౌన్ సీఐ గన్ మెన్ మరియు న్యాయ వాదుల పట్ల అనుచితంగా ప్రవర్తించిన గోదావరిఖని వన్ టౌన్ సిఐ పై చర్య తీసుకోవాల్సిందిగా అధిక సంఖ్యలో న్యాయవాదులు తరలి వెళ్లి ఈరోజు రామగుండం పోలీస్ కమిషనర్ ని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది అందు కు వారు సానుకూలంగా స్పందించా రు.తదనంతరం బార్ అసోసియేషన్ హాలులో నిర్వహించిన న్యాయవాదుల విస్తృతస్థాయి సమావేశంలోమార్కాపురం తిలక్ న్యాయవాది గారి పై దాడి చేసిన వన్ టౌన్ గన్ మెన్ మరియు న్యాయ వాదుల పట్ల అనుచితంగా ప్రవర్తించిన వన్ టౌన్ సిఐ ఇంద్రసేనారెడ్డి పై కఠిన చర్యలు చేపట్టాలని వారిపై చర్యలు తీసుకునే వరకు విధులకు బహిష్కరణకు పిలుపునివ్వడం జరిగింది. సోమవారం లోగా రామగుండం పోలీస్ కమిషనర్ గారి నుండి సరియైన స్పందన రాకపోతే సోమవారం విధుల కు దూరంగా ఉండి తదుపరి కార్యా చరణ కార్యక్రమాలు నిర్వహించాలని సమావేశంలో తీర్మానించారు.ఈ కార్యక్ర మంలో అధ్యక్ష కార్యదర్శులు తౌటం సతీష్ సిరిగ సంజయ్ కుమార్ ఉపాధ్య క్షులు దేశెట్టి అంజయ్యా కోశాధికారి ఎండి ఉమర్ జాయింట్ సెక్రెటరీ ముచ్చ కుర్తి కుమారస్వామి సీనియర్ కార్యవర్గ సభ్యుడు పంగ శంకర్ కార్యవర్గ సభ్యులు శోభ సభ శ్రీలత సీనియర్ న్యాయవాదులు జాగిరి రాజయ్య పాత అశోక్ చందల శైలజ పూర్మ శ్రీనివాస్ శాంతన్ కుమార్ సీతాకారి చంద్రశేఖర్ గుళ్ళ రమేష్ రామటెంకీ శ్రీనివాస్ వేల్పుల అరుణ్ పులిపాక ప్రవీణ్ వెంకటేష్ పోయిల సాగర్ విక్రమ్ సింగ్ తదితర సీనియర్ మరియు జూనియర్ న్యాయవాదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గట్టి పోటీ ఇచ్చాం

- **గులాబీ నేత కొనమొల్ల శ్రీనివాస్**
- **గ్రేటర్ ఎన్నికల్లో సత్తా చాటుతామన్న కొనమొల్ల శ్రీనివాస్**



**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 13 (నగరనిజం ప్రతినిధి):** మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీకి బీఆర్ఎస్ పార్టీ గట్టి పోటీ ఇచ్చిందని ఆ పార్టీ రాష్ట్ర నేత కొనమొల్ల శ్రీనివాస్ పేర్కొన్నారు. త్వరలో జరగనున్న గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పడం ఖా ఆయన జోస్యం చెప్పారు. శుక్రవారం నాడు మున్సిపల్ ఎన్నికల ఫలితాల నేపథ్యంలో మాట్లాడిన బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నేత కొనమొల్ల శ్రీనివాస్.... మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీకి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు చుక్కలు చూపించారని వ్యాఖ్యానించారు. చాలా మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు అత్తెసరు ఓట్ల మెజార్టీతో విజయం సాధించారని కొనమొల్ల శ్రీనివాస్ అభిప్రాయపడ్డారు. మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ రెండవ స్థానంలో నిలవడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. రెండేళ్ల క్రితం అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ఘోరంగా వైఫల్యం చెందిన కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలకు విశ్వాసం పోయిందని కొనమొల్ల శ్రీనివాస్ పేర్కొన్నారు. ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం పై నిరాశతో ఉన్న విషయం మున్సిపల్ ఎన్నికల ఫలితాలతో తేటతెల్లమైందని ఆయన అభిప్రాయపడ్డారు. మున్సిపల్ ఎన్నికల్లో సీట్ల సంఖ్య ఎలా ఉన్నా బీఆర్ఎస్ పార్టీకి ఓట్ల సంఖ్య గణనీయంగా పెరిగిందని కొనమొల్ల శ్రీనివాస్ వ్యాఖ్యానించారు. అధికార బలానికి తోడు డబ్బు ప్రభావంతో కాంగ్రెస్ అభ్యర్థులు పలుచోట్ల విజయం సాధించారని శ్రీనివాస్ విమర్శించారు.ప్రస్తుత మున్సిపల్ ఎన్నికల ఫలితాలు రాబోయే గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికలకు నాంది వంటివని శ్రీనివాస్ పేర్కొన్నారు. త్వరలో జరుగనున్న గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీని మట్టి కరిపించడం ఖాయమని కొనమొల్ల శ్రీనివాస్ జోస్యం చెప్పారు. గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ సత్తా చాటుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. మరోవైపు మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించిన బీఆర్ఎస్ నేతలకు శ్రీనివాస్ శుభాకాంక్షలు తెలిపారు.

## ఉమ్మడి కరీంనగర్ జిల్లా మున్సిపల్ ఎన్నికల ఫలితాలు




**రాయికల్ ఫిబ్రవరి 13 (నగర నిజం)** ఈరోజు వెలువడిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా మున్సిపల్ ఎన్నికల ఫలితాలు కరీంనగర్ కార్పొరేషన్ బిజెపి కైవసం, రామగుండం కార్పొరేషన్ కాంగ్రెస్ కైవసం, సిరిసిల్ల మున్సిపాలిటీ బి ఆర్ ఎస్ కైవసం, ధర్మపురి మున్సిపాలిటీ క్లీన్ స్వీప్ చేసిన కాంగ్రెస్, మంథని ,పెద్దపల్లి, సుల్తానాబాద్ ,కోరుట్ల, చొప్పదండి ,హుజురాబాద్, కాంగ్రెస్ విజయం,వేములవాడ ,రాయికల్, మెట్ పల్లి, జమ్మికుంట ,జగిత్యాల్, ఏ పార్టీకి స్పష్టమైన మెజార్టీ రాక హంగ్ ఏర్పడే అవకాశాలు ఉన్నాయి.


## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

- **కందుకూరు విద్యుత్ అధికారి ఏఈ వేణుగోపాల్ రెడ్డి**



**మహేశ్వరం, ఫిబ్రవరి 13 ,(నగరనిజం) :** నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని కందుకూరు విద్యుత్ అధికారి ఏఈ వేణుగోపాల్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కందుకూర్ టౌన్ కెవిపిఎస్ ఫీడర్ పరిధిలో మరమ్మతుల కారణంగా ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందన్నారు. కావున విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సంస్థకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కందుకూరు గేటు. కందుకూరు విలేజ్, రెడ్డి కాలనీ, యాదిరెడ్డి కాలనీ, పోలీస్ స్టేషన్ రోడ్, తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిరుపేయబడుతుందన్నారు.

## పేద కార్మికుని అంత్యక్రియలకు వెస్సో సహాయం




**కాకినాడ ఫిబ్రవరి 13** కాకినాడజగన్నాధపురం లో నివాసం ఉండే చందులూరి గిరీష్ కుమార్(55) రిక్షా మరియు ఆటో రిపేర్లు చేసుకుంటూ జీవనం సాగించేవారు. వారికి సంతానం లేదు. గత రెండు సంవత్సరములు గా ఆరోగ్యం సరిలేక గిరీష్ కుమార్ పనికి వెళ్లడం లేదు. కొద్ది రోజుల క్రితం గిరీష్ కుమార్ అనారోగ్యంతో శివైక్యం చెందారు. ఆర్థిక పరిస్థితుల వలన భర్త అంత్యక్రియలు పూర్తి చేయలేని పరిస్థితుల్లో స్థానిక సంక్షేమ సంఘం ద్వారా వెస్సో గురించి తెలుసుకుని, అతని భార్య సత్య గౌరి(55) ఆర్థిక సహాయం కొరకు వెస్సో ట్రస్టును ఆశ్రయించారు.వెస్సో ట్రస్టీలు గౌరవ దాతల సహకారంతో సత్య గౌరీ కి పది వేల రూపాయిల సహాయం అందజేశారు.

# ఘనంగా ఆంగ్ల భాషా దినోత్సవం









**కొల్లాపూర్ ఫిబ్రవరి 13 ( నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం)** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాజాపూర్ లో శ్రీమతి సరోజినీ నాయుడు జన్మదినాన్ని పురస్కరించుకొని ఆంగ్లభాష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. విద్యార్థులు ఇంగ్లీషులో ఉపన్యాసాలు, డ్రామాలు, పాటలు మరియు పద్యాలను పఠించడం జరిగింది. ఇంగ్లీష్ టెన్సెస్, పార్ట్స్ ఆఫ్ స్పీచ్, ప్రిపోజిషన్స్, ఆర్టికల్స్ లకు సంబంధించి విద్యార్థులు స్కిట్ రూపంలో ప్రదర్శించడం జరిగింది. ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు మాట్లాడుతూ.... ఇంగ్లీషు భాష విద్యార్థుల జీవితాలలో ముఖ్యమైన పాత్ర పోషించడం జరుగుతుంది. కావున ప్రతి ఒక్క విద్యార్థి ప్రతిరోజు ఇంగ్లీషులో మాట్లాడడానికి ప్రయత్నం చేయాలని తెలియజేయడం జరిగింది. అత్యున్నత ప్రదర్శన చేసిన విద్యార్థులకు బహుమతులను ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గట్టయ్య, మల్లికార్జున్, మల్లికార్జున్, ప్రభాకర్, శ్రీశైలం, శ్రీలత, మహేష్ మరియు విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో 'బీఆర్ఎస్' ప్రభంజనం


ఇబ్రహీంపట్నం మున్సిపల్ 1వ వార్డు బీజేపీ కౌన్సిలర్ ముత్యాల శ్యామల




ఇబ్రహీంపట్నం మున్సిపల్ 2వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ నీళ్ల భాను బాబు


ఇబ్రహీంపట్నం మున్సిపల్ 3వ వార్డు స్వతంత్ర అభ్యర్థి కౌన్సిలర్ దాసరి మురళీకృష్ణ


ఇబ్రహీంపట్నం మున్సిపల్ బీఆర్ఎస్ 4వ వార్డు కౌన్సిలర్ కొంద్రు ప్రవీణ్ కుమార్


ఇబ్రహీంపట్నం మున్సిపల్ 6వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ మెహ్మద్ అమీనా భేగం


ఇబ్రహీంపట్నం మున్సిపల్ సీతారాంపేట్ 7వ వార్డు బీఆర్ఎస్ కౌన్సిలర్ టేకుల సుదర్శన్ రెడ్డి


ఇబ్రహీంపట్నం మున్సిపల్ 8వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ వర్త్య రాందాస్ నాయక్


ఇబ్రహీంపట్నం మున్సిపల్ 9వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ దారు రాఘవేందర్ రావు


ఇబ్రహీంపట్నం మున్సిపల్ 12వ వార్డు బీఆర్ఎస్ కౌన్సిలర్ కొండిగారి త్రిలోక్ కుమార్


ఇబ్రహీంపట్నం మున్సిపల్ 13వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ గా ఇందూరి శ్రీనివాస్



ఇబ్రహీంపట్నం మున్సిపల్ 15వ వార్డు బీఆర్ఎస్ కౌన్సిలర్గా క్యామ శంకర్


ఇబ్రహీంపట్నం మున్సిపల్ 18వ వార్డు బీజేపీ కౌన్సిలర్గా సిద్ధం భానుప్రియ


ఇబ్రహీంపట్నం మున్సిపల్ 19వ వార్డు బీఆర్ఎస్ కౌన్సిలర్గా ఆకుల యాదగిరి

## ● 13 వార్డుల్లో బీఆర్ఎస్ విజయం, చైర్మన్ పదవి ఖాయం

## ● కాంగ్రెస్‌కు 8, బీజేపీకి 2, స్వతంత్రానికి 1 స్థానం

**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 13 ( నగరనిజం ) :** ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ స్పష్టమైన మెజారిటీ సాధించి చైర్మన్ పదవిని కైవసం చేసుకుంది. మొత్తం 24 వార్డుల్లో జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ 13 స్థానాలు గెలుచుకుని మున్సిపాలిటీలో ఆధిపత్యం చాటుకుంది. కాంగ్రెస్ పార్టీ 8 వార్డుల్లో విజయం సాధించగా, బీజేపీకి 2 స్థానాలు, స్వతంత్ర అభ్యర్థికి 1 స్థానం దక్కింది. పలుచోట్ల పోటీ ఉత్కంఠభరితంగా సాగింది. 7వ వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి టేకుల సుదర్శన్ రెడ్డి కేవలం రెండు ఓట్ల తేడాతో కాంగ్రెస్ అభ్యర్థిపై విజయం సాధించడం ప్రత్యేకంగా నిలిచింది. 3వ వార్డులో స్వతంత్ర అభ్యర్థి దాసరి మురళి కృష్ణ విజయం సాధించడం ఎన్నికలలో ఆసక్తికర పరిణామంగా మారింది. కాంగ్రెస్ పార్టీ 2, 6, 8, 9, 10, 13, 14, 22 వార్డుల్లో గెలిచి గట్టి పోటీ ఇచ్చింది. బీజేపీ 1, 18 వార్డుల్లో విజయాన్ని నమోదు చేసింది. అయితే మొత్తం ఫలితాల్లో బీఆర్ఎస్ పార్టీ 13 వార్డులు గెలుచుకోవడంతో మున్సిపాలిటీపై పూర్తి పట్టు సాధించింది. ఫలితాలు వెల్లడైన వెంటనే బీఆర్ఎస్ కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. మిఠాయిలు పంచుకుంటూ విజయోత్సవాలు నిర్వహించారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ అభివృద్ధికి కృషి చేస్తామని పార్టీ నాయకులు తెలిపారు.

## ● ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ ఎన్నికలు

### ● వార్డుల వారీగా విజేతలు మెజారిటీ & సమీప అభ్యర్థి

వార్డు 1: ముత్యాల శ్యామల (బీజేపీ) 17 ఓట్లు
సమీప అభ్యర్థి: చింతం రాధమ్మ (కాంగ్రెస్)
వార్డు 2: భాను బాబు నీళ్ల (కాంగ్రెస్) 83 ఓట్లు
సమీప అభ్యర్థి: యస్.డి.ఇదాయత్ ఆలీ (బీఆర్ఎస్)
వార్డు 3: దాసరి మురళి కృష్ణ (స్వతంత్ర) 86 ఓట్లు
సమీప అభ్యర్థి: బర్తాకి జగన్నాదం (కాంగ్రెస్)
వార్డు 4: కొంద్రు ప్రవీణ్ కుమార్ (బీఆర్ఎస్) 13 ఓట్లు
సమీప అభ్యర్థి: యాచారం శ్రీకాంత్ (కాంగ్రెస్)
వార్డు 5: జెర్కోని మమత రాజు (బీఆర్ఎస్) 56 ఓట్లు
సమీప అభ్యర్థి: పెద్దగారి మణికీర్తి (కాంగ్రెస్)
వార్డు 6: మెహమ్మద్ అమీనా భేగం (కాంగ్రెస్) 265 ఓట్లు
సమీప అభ్యర్థి: శెట్టి సుభాషిణి (బీఆర్ఎస్)
వార్డు 7: టేకుల సుదర్శన్ రెడ్డి (బీఆర్ఎస్) 2 ఓట్లు
సమీప అభ్యర్థి: టేకుల కమలాకర్ రెడ్డి (కాంగ్రెస్)
వార్డు 8: వర్త్య రాందాస్ (కాంగ్రెస్) 217 ఓట్లు
సమీప అభ్యర్థి: రమావత్ నర్సింహ్మా (బీఆర్ఎస్)
వార్డు 9: దారు రాఘవేందర్ రావు (కాంగ్రెస్) 11 ఓట్లు
సమీప అభ్యర్థి: జక్క రవీందర్ రెడ్డి (బీజేపీ)
వార్డు 10: దొంతరమోని భార్గవి (కాంగ్రెస్) 329 ఓట్లు
సమీప అభ్యర్థి: భాగ్యలక్ష్మి కాకి (బీజేపీ)
వార్డు 11: కోంద్రు శ్రీలత (బీఆర్ఎస్) 283 ఓట్లు
సమీప అభ్యర్థి: ఆముదాల కళావతి (కాంగ్రెస్)
వార్డు 12: కొండిగారి త్రిలోక్ కుమార్ (బీఆర్ఎస్) 100 ఓట్లు
సమీప అభ్యర్థి: అర్పుల చంద్రయ్య (కాంగ్రెస్)
వార్డు 13: ఇందూరి శ్రీనివాస్ (కాంగ్రెస్) 271 ఓట్లు
సమీప అభ్యర్థి: ఆకుల సురేష్ (బీఆర్ఎస్)
వార్డు 14: ఎదుల్ల విజయలక్ష్మీ (కాంగ్రెస్) 25 ఓట్లు
సమీప అభ్యర్థి: మొద్దు సుష్మరెడ్డి (స్వతంత్ర)
వార్డు 15: క్యామ శంకర్ (బీఆర్ఎస్) 102 ఓట్లు
సమీప అభ్యర్థి: తాళ్ళ శ్రీశైలం గౌడ్ (కాంగ్రెస్)
వార్డు 16: అలువాల జ్యోతి (బీఆర్ఎస్) 348 ఓట్లు
సమీప అభ్యర్థి: ఈర్లపల్లి సునిత (కాంగ్రెస్)
వార్డు 17: మడుపు లక్ష్మమ్మ (బీఆర్ఎస్) 72 ఓట్లు
సమీప అభ్యర్థి: ముత్యాల శ్రీలత (బీజేపీ)
వార్డు 18: సిద్దం భాను ప్రియ (బీజేపీ) 182 ఓట్లు
సమీప అభ్యర్థి: పండుగ సులోచన (బీఆర్ఎస్)
వార్డు 19: ఆకుల యాదగిరి (బీఆర్ఎస్) 6 ఓట్లు
సమీప అభ్యర్థి: మొమ్మద్ పెరోజ్ (కాంగ్రెస్)
వార్డు 20: జయ మంద (బీఆర్ఎస్) 95 ఓట్లు
సమీప అభ్యర్థి: పంది భానుప్రియ (కాంగ్రెస్)
వార్డు 21: చిలుకల బుగ్గరాములు (బీఆర్ఎస్) 124 ఓట్లు
సమీప అభ్యర్థి: ఈగల రాములు (కాంగ్రెస్)
వార్డు 22: కప్పరి స్రవంతి (కాంగ్రెస్) 46 ఓట్లు
సమీప అభ్యర్థి: వింజమూరి శిరీష (బీఆర్ఎస్)
వార్డు 23: నీలం స్వేత (బీఆర్ఎస్) 12 ఓట్లు
సమీప అభ్యర్థి: చేనమోని చంద్రకళ (కాంగ్రెస్)
వార్డు 24: గూడూరు గిరీష్ (బీఆర్ఎస్) 76 ఓట్లు
సమీప అభ్యర్థి: పబ్బె శ్రీనివాస్ (కాంగ్రెస్)


ఇబ్రహీంపట్నం మున్సిపల్ 20వ వార్డు బీఆర్ఎస్ కౌన్సిలర్గా మంద జయ


ఇబ్రహీంపట్నం మున్సిపల్ 21వ వార్డు బీఆర్ఎస్ కౌన్సిలర్గా చిలుకల బుగ్గరాములు


ఇబ్రహీంపట్నం మున్సిపల్ 22వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్గా కప్పరి స్రవంతి




ఇబ్రహీంపట్నం మున్సిపల్ 23వ వార్డు బీఆర్ఎస్ కౌన్సిలర్గా నీలం శ్వేత


ఇబ్రహీంపట్నం మున్సిపల్ 24వ వార్డు బీఆర్ఎస్ కౌన్సిలర్గా గూదురి గిరీష్


ఇబ్రహీంపట్నం మున్సిపల్ 5వ వార్డు బీఆర్ఎస్ కౌన్సిలర్ జెర్కోని మమత


ఇబ్రహీంపట్నం మున్సిపల్ ఖానాపూర్ 10వ వార్డు కౌన్సిలర్ కౌన్సిలర్ దొంతరమోని భార్గవి


ఇబ్రహీంపట్నం మున్సిపల్ 11వ వార్డు బీఆర్ఎస్ కౌన్సిలర్ కొంద్రు శ్రీలత


ఇబ్రహీంపట్నం మున్సిపల్ 14వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ గా ఎదుల్ల విజయ


ఇబ్రహీంపట్నం మున్సిపల్ 16వ వార్డు బీఆర్ఎస్ కౌన్సిలర్గా అల్వాల జ్యోతి


ఇబ్రహీంపట్నం మున్సిపల్ 17వ వార్డు బీఆర్ఎస్ కౌన్సిలర్గా మదుపు లక్ష్మమ్మ

Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

**ఎటో వెళ్లి పోతుంది మనసు..**

**మనషి ఆశ నిరాశలతోనే అర్ధాయువు ముగిస్తుంది..**

ఆశే లేని జీవితమంటూ ఓ లచ్చా గుమ్మడి.. అని ఒక రచయిత రచన చేస్తే.. మరొక కవి మాయమై పోతున్నాడమ్మా.. మనిషి అన్నవాడు..మచ్చుకైనా లేడు చూడు మానవత్వం ఉన్నవాడు..అని గానం చేస్తూ మనిషి తీరు తెన్నులను గురించి కళ్ళకు కట్టినట్లు చెప్పిన మానిషి నడవడిక మాత్రం మారడం లేదు..పుట్టుక చావు అనే ఈ జీవిత తంత్రంలో చివరకు తీసుకెళ్ళింది ఏముంది పిడికెడు మన్ను తప్పా. పాడే మోసి కట్టే కాల్చే వ్యక్తి అయిన సరే చివరకు ఆ కట్టెలోనే బూడిద కావాలి కదా.. కనీసం కనికరం లేని ఈ జీవితానికి అర్థం ఏముంది. అడిగితే అర్ధ రూపాయి ఇవ్వని ఈ పాలకులు సాధించింది ఏముంది పదవుల కోసం పాకులాట తప్పా.. పనికోసం మనము మనకోసం పని అని సామాన్య జనం పాకులాడుతుంటే కనీసం ఇటు వైపు చూడని ప్రభుత్వాలు ఎంత దాచిపెట్టాము అనే పనిలో వారు ఉన్నారు.. తారలు తిన్నా తరగని సంపాదనలో పడి మనిషి అర్ధ ఆయుష్షుతో జీవితాన్ని చాలిస్తునాడు. అందితే జుట్టు అందకపోతే కాళ్లు అన్నట్లు.. దొరికిన కాడికి దోచుకోవడమే తప్పా దోసిపెట్టే నాథుడే లేకపోయే.. దొర నీ కాళ్లు మొక్కుత బాంచెన్ అనే బానిస బతుకుల దగ్గర నుంచి మొదలుకొని స్వతంత్ర్యం వచ్చి ఇన్ని ఏళు ళ్ళ గడిచిన కూడా కనీసం గంజి మెతుకులు నోచుకోనోళ్లు ఈరోజుకు ఉన్నారు. అంటే మనం ఈ పరిస్థితిలో ఉన్నామో అర్థం అవుతుంది. పెళ్లి బంతిలో కూర్చోని వడ్డించే వాడు మన వాడే కదా నాలుగు ముక్కలు ఎక్కువ పడతాయి అని సంబర పడ్డట్లు పాలించే వారు మన వాళ్ళు అయిన కూడా పరాయి వాళ్ళని చేసి చూస్తున్నారు. అడిగితే ఒక్క తిప్పలా అడగక పోతే మరొక తిప్పలా.. అన్ని ఉన్నా అల్లుడి నోట్లో శని ఉన్నట్లు ..అడిగితే అల్లుడాయే చూడబోతే చుట్టమాయే.. చట్టాలు అన్ని చుట్టాలు అయి కూర్చున్నపుడు చూస్తూ ఉండడం తప్పా చేసేది ఏమీ లేదు.. అందుకే ప్రాజా యుద్ద నౌక గద్దర్ ఇలా అంటారు.. అడిగితే ఆకలి తీరదు.. ఆకలి తీరదు.. ఆకలి తీరదు.. అరే.. గుద్ది గుంజుకుందాము రో..

ళి2:43 జూఎ, 8/2/2026 రి లింగస్వామి గౌడ్: కోట్లకు పడగెత్తిన కాటికి కాలు చాపాల్సిందే.. తిరగబడి తరిమినప్పుడే ఈ తరగని సంపద మనదవుతుంది. మనసులో ఒకటి పెట్టుకుని పైకి సవతి తల్లి ప్రేమ వెదజల్లుతున్న ఈ మనిషి ఎన్నటికి మారతాడో.. డబ్బు అనే మైకంలో పడి ఆ డబ్బుతోనే సంసారం చేస్తున్న ఈ వ్యభిచారి మనిషి .. బతికి ఉన్నప్పుడు బానిస లెక్క కూడా చూడని మనిషి భారమై పోయాక గుక్కెడు మంచి నీళ్ళు కూడా నోచుకోకపోయే.. నాది నాది అని తపిస్తున్నావు తప్పా నీలోనే నాథుడే లేడు కదా.. ఆరు అడుకుల జాగా కోసం అంగళాలు చాపి అడుగులు వేస్తున్నావు.. దొరల సొమ్ము దొంగల పాలు అయినట్లు చివరకు నీవు సంపాదించిన చిల్లి గవ్వ కూడా నీతో రాదు.. పాడే మోసే నాథుడే లేకపోయే పైసలిచ్చి నడిపించే రోజులొచ్చే.. పైసా పైసా అని పరితపిస్తావు ఎందుకు పనికి రాని పైసా..కోసం పాకులాటలెందుకు ప్రేమను పంచుకుంటే పెంచుకుంటుంది.. పైసా కోసం బంధం, బంధుత్వాలు తెంచుకుని అనాథ గా మిగలడం జీవితానికి అర్థం లేదు. నలుగురిలో చిరకాలం ఉండిపోవాలి అంటే ఎంత దాచిపెట్టాము అనే దాని కంటే ఎంత దోచిపెట్టాము అనేది ముఖ్యం..

**అడగనిది అమ్మ అయిన అన్నం పెట్టదు అంటారు.. అడిగిన కూడా పెట్టే నాథుడే లేడు.. అడిగితే ఒక తిప్పలా అడగక పోతే మరొక తిప్పలా.. దుప్పటి ఉన్నంత వరకే కాళ్లు చాపాలి అనే సామెత ఊరికనే పుట్టలేదు. దాచి దాచి పెట్టీ దోసిట్ల కొన్ని గింజలు వేసినట్లు ఉంది మన పాలకుల మాటలు కోటలు దాటుతున్నాయి. కోట్లు వేసుకుని కొట్టాడుదాం అంటే కేసులు పెట్టీ కతం చేస్తున్నారు..**